# TET – 2018

## PAPER-II (A) TELUGU LANGUAGE

## 18-6-2018 – S2

1. Unfolding of the inborn, innate abilities of a person along with age is called
   1. Growth
   2. Development
   3. Maturation
   4. Readiness

   జన్మతః వ్యక్తిలో ఉన్న అంతర్గత సామర్థ్యాలు వయస్సుతోపాటు వికసించటమే

   1. పెరుగుదల
   2. వికాసం
   3. పరిణతి
   4. సంసిద్ధత

2. The process that is continuous and cumulative is ………..

1. Growth
2. Development
3. Heredity
4. Maturation

అవిచ్ఛిన్నంగా, సంచితంగా జరిగే ప్రక్రియ

1. పెరుగుదల
2. వికాసం
3. అనువంశికత
4. పరిపక్వత

3. Quantitative change is …

1. Growth
2. Development
3. Maturation
4. Heredity

పరిమాణాత్మక మార్పు...

1. పెరుగుదల
2. వికాసం
3. పరిపక్వత
4. అనువంశికత

4. Stanley Hall identified this stage as ‘emotionally instable’

    1. Babyhood
    2. Childhood
    3. Adolescence
    4. Old age

    స్టాన్లీహాల్ ‘ఉద్వేగ అస్థిరత’ ఉన్న దశగా దీన్ని గుర్తించారు

    1. శైశవదశ
    2. బాల్యదశ
    3. కౌమారదశ
    4. వృద్ధాప్యం

5. The Psychologist who explained about incorporation, accommodation and schemata

    1. Vygotsky
    2. Chomsky
    3. Jean Piaget
    4. Kohlberg

    సంశ్లేషణం, అనుగుణ్యం, స్కీమాట గురించి వివరించిన మనోవిజ్ఞాన శాస్త్రవేత్త

    1. వైగోట్స్కీ
    2. చామ్స్కీ
    3. జీన్ పియాజే
    4. కోల్బర్గ్

6. The level at which children judge morality on the basis of physical punishment

   1. Pre-conventional
   2. Conventional
   3. Post-conventional
   4. Democratic morality

   పిల్లలు ఈ స్థాయిలో నైతికతను శారీరక శిక్ష పరంగా అంచనా వేస్తారు

   1. పూర్వ సంప్రదాయ నైతికత
   2. సంప్రదాయ నైతికత
   3. ఉత్తర సంప్రదాయ నైతికత
   4. ప్రజాస్వామ్య నైతికత

7. Name the Psychologist who proposed that children by birth have the ability to grasp universal language principles

   1. Piaget
   2. Vygotsky
   3. Chomsky
   4. Skinner

   శిశువులు సార్వత్రిక భాషాసూత్రాలను, వ్యాకరణ నిర్మాణాలను నిక్షిప్తం చేసుకొనే సామర్థ్యంతో జన్మిస్తారని పేర్కొన్న మనోవిజ్ఞానశాస్త్రవేత్త

   1. పియాజే
   2. వైగోట్‌స్కీ
   3. చామ్‌స్కీ
   4. స్కిన్నర్

8. The first stage in Erickson's eight Psycho-social developmental stages is

1. Trust Vs Mistrust
2. Initiative Vs Guilt
3. Industry Vs Inferiority
4. Autonomy Vs Shame

ఎరిక్‌సన్ ప్రతిపాదించిన ఎనిమిది మనోసాంఘిక వికాస దశలలో మొదటిది

1. నమ్మకం Vs అపనమ్మకం
2. చొరవ Vs అపరాధం
3. శ్రమశీలత Vs న్యూనత
4. స్వయంప్రతిపత్తి Vs సిగ్గు

9. The concept of 'Emotional intelligence' was proposed by ....

1. Alfred Binet
2. Daniel Golman
3. Howard Gardner
4. Spearman

'ఉద్వేగప్రజ్ఞ' భావనను ప్రవేశపెట్టినవారు

1. ఆల్ఫ్రెడ్ బినె
2. డానియల్ గోల్‌మన్
3. హొవార్డ్ గార్డ్‌నర్
4. స్పియర్‌మన్

10. The concept of 'Intelligence Quotient' was first introduced by .........

1. Binet
2. Simon
3. William Stern
4. Terman

ప్రజ్ఞాలబ్ధి అనే భావనను మొదటగా ప్రవేశపెట్టినవారు

1. బినే
2. సైమన్
3. విలియం స్టెర్న్
4. టెర్మన్

11. The ability of an individual to develop satisfactory relationship with the environment is ....

1. Personality
2. Adjustment
3. Intelligence
4. Attitude

వ్యక్తి పరిసరాలతో సంతృప్తికరమైన సంబంధంను ఏర్పరచుకొనే సామర్థ్యమే -

1. మూర్తిమత్వం
2. సర్దుబాటు
3. ప్రజ్ఞ
4. వైఖరి

12. Sociometry was first used by

1. J. L. Moreno
2. Sheldon
3. Kreshmer
4. Erickson

సాంఘికమితి సాధనమును మొదటిసారిగ ఉపయోగించినవారు

1. జె.ఎల్. మొరినో
2. షెల్డన్
3. క్రెష్మర్
4. ఎరిక్సన్

13. The change in behavior in an organism due to experience and training is …..

1. Development
2. Maturation
3. Motivation
4. Learning

అనుభవం, శిక్షణ ద్వారా జీవి ప్రవర్తనలో జరిగే పరివర్తనమే

1. వికాసం
2. పరిపక్వత
3. ప్రేరణ
4. అభ్యసనం

14. The aim to reach higher level of goals is related to …

1. Learning styles
2. Aspiration
3. Readiness
4. Achievement motivation

ఉన్నతస్థాయి గమ్యాలను చేరుకోవాలి అనే లక్ష్యం దీనికి సంబంధించినది

1. అభ్యసన శైలి
2. ఆకాంక్ష
3. సంసిద్ధత
4. సాధన ప్రేరణ

15. Name the theorist who proposed when the number of Trials increases the number of errors decrease and thus learning happens -

1. Pavlov
2. Skinner
3. Thorndike
4. Kohler

ప్రయత్నాల సంఖ్య పెరగడం వల్ల దోషాల సంఖ్య తగ్గి అభ్యసనం జరుగుతుందని పేర్కొన్న సిద్ధాంతకర్త

1. పావ్‌లోవ్
2. స్కిన్నర్
3. థార్న్‌డైక్
4. కోహెలర్

16. In Pavlov's experiment, the dog's salivation after conditioning is called ____________

1. Conditioned response
2. Natural response
3. Higher order conditioning
4. Unconditioned response

పావ్‌లోవ్ చేసిన ప్రయోగంలో నిబంధన ఏర్పడిన తరువాత కుక్క లాలాజలం స్రవించడాన్ని ............ అంటారు

1. నిబంధిత ప్రతిస్పందన
2. సహజ ప్రతిస్పందన
3. ఉన్నత క్రమ నిబంధన
4. నిర్నిబంధిత ప్రతిస్పందన

17. "Instrumental conditioning" is also called as …….

1. 'S' type conditioning
2. Classical conditioning
3. Higher order conditioning
4. Operant conditioning

"పరికరాత్మక నిబంధనానికి" మరో పేరు......

1. 'S' టైపు నిబంధనం
2. శాస్త్రీయ నిబంధనం
3. ఉన్నత క్రమ నిబంధనం
4. కార్యసాధక నిబంధనం

18. Name the Psychologist who spoke about "Zone of Proximal Development"

1. Hurlock
2. Bandura
3. Chomsky
4. Vygotsky

"సామీప్య వికాస మండలం" గురించి ప్రస్తావించిన మనోవిజ్ఞానశాస్త్రవేత్త

1. హార్లాక్
2. బండూరా
3. చామ్‌స్కీ
4. వైగోట్ స్కీ

19. A student is drawing a picture to satisfy himself. This is an example of

1. Intrinsic motivation
2. Extrinsic motivation
3. Achievement motivation
4. Social motivation

ఒక విద్యార్థి తన తృప్తికొరకు ఒక మంచి చిత్రాన్ని గీస్తున్నాడంటే అతనిలో ప్రేరణ -

1. అంతర్గత ప్రేరణ
2. బహిర్గత ప్రేరణ
3. సాధన ప్రేరణ
4. సామాజిక ప్రేరణ

20. The ability of an individual to store his experiences in the brain and recall them into his consciousness whenever required is

1. Memory
2. Recognition
3. Retention
4. Learning

వ్యక్తి తన అనుభవాలను మెదడులో నిక్షిప్తపరచి మళ్ళీ అవసరమైనప్పుడు చేతనంలోకి తీసుకురాగల సామర్థ్యమే -

1. స్మృతి
2. గుర్తింపు
3. ధారణ
4. అభ్యసనం

21. When a learnt material 'A' interferes with present learning of material 'B', then the interference is called -

1. Retro active inhibition
2. Passive decay
3. Repression
4. Pro active inhibition

గత అభ్యసన అంశాలు 'A' ప్రస్తుత అభ్యసన అంశాలు 'B' పునఃస్మరణకు అవరోధంగా ఉండడాన్ని ఇలా అంటారు.

1. తిరోగమన అవరోధం
2. స్మృతిక్షయం
3. దమనం
4. పురోగమన అవరోధం

22. An individual who has learnt cycling, easily learns to ride a motor cycle. It is

1. Positive transfer
2. Negative transfer
3. Bilateral transfer
4. Zero transfer

సైకిల్ తొక్కడం నేర్చినవాడు సులభంగా మోటర్ సైకిల్‌ను నడపడం నేర్చుకోగలడు. ఇది

1. అనుకూల బదలాయింపు
2. ప్రతికూల బదలాయింపు
3. ద్విపార్శ్వ బదలాయింపు
4. శూన్య బదలాయింపు

23. The field of vision of blind persons is

1. below $20^o$
2. between $20^o$ to $40^o$
3. between $40^o$ to $60^o$
4. $60^o$ to $90^o$

అంధులలో దృష్టి క్షేత్ర కోణం -

1. $20^\circ$ కన్నా తక్కువ
2. $20^\circ$ నుండి $40^\circ$ వరకు
3. $40^\circ$ నుండి $60^\circ$ వరకు
4. $60^\circ$ నుండి $90^\circ$ వరకు

24. Name of the Psychologist who opined that learning is 'Construction of Knowledge'

1. J.B. Watson
2. Bandura
3. Bruner
4. W.C. Bagley

అభ్యసనం అంటే జ్ఞాననిర్మాణం అని పేర్కొన్న మనోవిజ్ఞాన శాస్త్రవేత్త

1. జె.బి. వాట్సన్
2. బండురా
3. బ్రూనర్
4. డబ్ల్యూ.సి.బాగ్లే

25. Name the programme / project that was intended to give quality education to children between the age group of 14-18 years.

14 నుండి 18 సం॥ వయస్సు గల పిల్లలందరికి గుణాత్మక విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పడిన కార్యక్రమం / పథకం

1. DPEP
2. SSA
3. RMSA
4. DIET

26. Name the State which is exempted from Right to Free and Compulsory Education

1. Jammu-Kashmir
2. Bihar
3. Uttaranchal
4. Kerala

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం నుండి ఈ రాష్ట్రానికి మినహాయింపు ఉంది

1. జమ్ము-కాశ్మీర్
2. బీహార్
3. ఉత్తరాంచల్
4. కేరళ

27. The classes included in 'Elementary Education' are ……

1. 1 to 5th class
2. 1 to 8th class
3. 1 to 10th class
4. 1 to 12th class

"ఎలిమెంటరీ విద్య" ఈ తరగతులకు సంబంధించినది

1. 1 నుండి 5వ తరగతి వరకు
2. 1 నుండి 8వ తరగతి వరకు
3. 1 నుండి 10వ తరగతి వరకు
4. 1 నుండి 12వ తరగతి వరకు

28. Child Rights in India are applicable to the following age group of children

1. day of birth to 6 years
2. 6 years to 14 years
3. below 14 years of age
4. below 18 years of age

భారతదేశంలో బాలల హక్కులు ఈ వయస్సువారికి అన్వయింపబడినవి

1. పుట్టినప్పటి నుండి 6 సం॥ వరకు
2. 6 సం॥ - 14 సం॥ వరకు
3. 14 సం॥ లోపు పిల్లలందరికి
4. 18 సం॥ లోపు పిల్లలందరికి

29. The type of Education where teaching learning programme is imparted to children with special needs along with normal children in the same school is ..

1. Special Education
2. Integrated Education
3. Inclusive Education
4. Non-formal Education

సాధారణ పిల్లలతోపాటు ప్రత్యేక అవసరాలు గల పిల్లల్ని కూడా కలిపి ఒకే పాఠశాలలో బోధనాభ్యసన కార్యక్రమాలను నిర్వహించే విద్య

1. ప్రత్యేక పాఠశాల విద్య
2. సమగ్ర విద్య
3. సమ్మిళిత విద్య
4. అనియత విద్య

30. In CCE, if one is Summative evaluation, then the other evaluation is

1. Diagnostic evaluation
2. Qualitative evaluation
3. Quantitative evaluation
4. Formative evaluation

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో ఒకటి సంగ్రహణాత్మక మూల్యాంకనం, రెండవది

1. లోపనిర్ధారణ మూల్యాంకనం
2. గుణాత్మక మూల్యాంకనం
3. పరిమాణాత్మక మూల్యాంకనం
4. నిర్మాణాత్మక మూల్యాంకనం

31. “పొమ్మెవ్వడ నేను నీకు బుద్ధులు సెప్పన్” అన్నది

1. పులి ఆవుతో
2. పులితో ఆవు
3. ధర్మరాజు కృష్ణునితో
4. అన్నపూర్ణాదేవి వ్యాసునితో

32. “ధర్మము నా జీవము, నీతి నా మతము, సతీశ్రేయము నాలక్ష్యము” అని ప్రకటించుకొన్న కవయిత్రి

1. వసంతకన్నభిరాన్
2. సావిత్రి
3. కల్పన
4. వరలక్ష్మమ్మ

33. “బాలింతరాలు” పదంలో రుగాగమసంధి ఏర్పడటానికి కారణం

1. కర్మధారయంలో పేదాది శబ్దాలకు ఆలు శబ్దం పరమవడం
2. కర్మధారయంలో తత్సమపదాలకు ఆలు శబ్దం పరమవ్వడం
3. తత్పురుషంలో తద్భవ పదాలకు ఆలుశబ్దం పరమవ్వడం
4. అసంయుక్త హల్లునకు ద్విత్వం బహుళంగా రావడం

34. జతపరచండి.

(అ) తాళాలువేసి (య) చేదర్థం

(ఆ) కాపలా కాస్తూ (ర) క్త్వార్థం

(ఇ) ఎదిగినట్లైతే (ల) శత్రర్థం

1. అ - య; ఆ - ర; ఇ - ల
2. అ - య; ఆ - ల; ఇ - ర
3. అ - ర; ఆ - ల; ఇ - య
4. ఆ - ల; ఇ - ర; అ - య

35. సిరియె భోగోపలబ్ధికి 'జీవగఱ్ఱ' ఈ వాక్యంలో జీవగఱ్ఱ అను జాతీయానికి వివరణ

1. జీవనాధారం
2. చేతికర్ర
3. కొరత
4. లెక్కచేయకపోవడం

36. కర్మణి వాక్యాలలో కర్తకు చేరే విభక్తి ప్రత్యయం

1. ద్వితీయా విభక్తి
2. తృతీయా విభక్తి
3. చతుర్థీ విభక్తి
4. పంచమీ విభక్తి

37. కింది వాటిలో చతుర్థీతత్పురుష సమాసాన్ని గుర్తించండి.

1. గుణహీనుడు
2. సభాభవనం
3. దొంగలభయం
4. రామబాణం

38. 'చంపకమాల' పద్యానికి ఇది ఒక లక్షణం

1. యతిస్థానం 14వ అక్షరం
2. ప్రాస నియమం లేదు
3. ప్రతిపాదంలో 19 అక్షరాలు ఉంటాయి
4. ప్రతిపాదంలో మూడవ గణంగా భగణం ఉంటుంది

39. 'యత్నం' అనే పదానికి వికృతి

1. యాగము
2. జతనం
3. జగం
4. జంధ్యము

40. "మతమేదైనను భాషయేదయిన సంపాదించుకొన్నటి సం
స్కృతియేదైనను నిండు నీ తనువులో జీర్ణించు జాతీయతా"

ఈ పద్యపాదాల ద్వారా కవి చెప్పదలుచుకున్న విషయం

1. ప్రాంతీయతావాదం
2. భిన్నత్వంలో ఏకత్వం
3. భాషావాదం
4. దేశసంపదలు

41. భగవంతునికి కానుకలు, పూజలకన్నా దయాదాక్షిణ్యాలు, దానధర్మాలు ఇష్టమని తెలిపే గేయకథ

1. స్నేహబంధం
2. మ్రోగిన గంటలు
3. త్యాగం
4. మనపండుగలు

42. 'మధువనమెల్ల గొల్లగొన, మర్కటవల్లభునాజ్ఞద్రోయ' ఈ వాక్యంలో మర్కటవల్లభుడు

1. సుగ్రీవుడు
2. దధిముఖుడు
3. నీలుడు
4. నలుడు

43. 'శ్రాంతి' అనే పదానికి అర్థం

1. వెలుగు
2. బడలిక
3. దాహం
4. ఆకలి

44. 'పాటు' అనే పదానికి పర్యాయపదాలు.

1. కష్టము, ఇబ్బంది
2. భ్రంశనం, సంపాతం
3. సుఖం, ఆనందం
4. పని, సంపాతం

45. 'సమగ్రాంధ్ర సాహిత్యం' రచయిత

1. సి. నారాయణరెడ్డి
2. కందుకూరి వీరేశలింగం
3. ఆరుద్ర
4. ఆత్రేయ

46. కింది వాక్యాల్లో విధ్యర్థక వాక్యాన్ని గుర్తించండి.

1. ఇప్పుడు మళ్ళీ నువ్వు ఊరికెళ్ళడం ఎందుకు?
2. ఇక్కడే ఉండి చదువుకో!
3. మా నాన్న రమ్మన్నాడు. మామయ్యా! నన్ను పంపించవూ!
4. మెల్లగా నా గదిలోంచి జారిపోయాడు.

47. ఎఱ్ఱన తన నృసింహపురాణాన్ని వీరికి అంకితమిచ్చాడు

1. పెదకోమటి వేమారెడ్డికి
2. రాజరాజ నరేంద్రునికి
3. అహోబిల నృసింహస్వామికి
4. ప్రోలయ వేమారెడ్డికి

48. ఒక పుస్తకం యొక్క తాత్త్వికతను, అంతస్సారాన్ని, ఆశయాల్ని, శ్రమను తెలియజేసేది.

1. వ్యాసం
2. ముందుమాట
3. వ్యవహారరూపం
4. సంకలనం

49. 'ముద్ర' అనే పదానికి నానార్థాలు

1. చంద్రుడు, అచ్చువేయడం
2. గుర్తు, నీరు
3. ఒక అలంకారం, రెల్లుపూవు
4. గుర్తు, ఒక అలంకారం

50. 'శరచ్చంద్రికలు' అనే పదాన్ని విడదీస్తే

1. శిరః + చంద్రికలు
2. శరస్ + ఛంద్రికలు
3. శరత్ + చంద్రికలు
4. శిరస్ + చంద్రికలు

51. జాతి పద్యం

1. ద్విపద
2. తేటగీతి
3. ఆటవెలది
4. సీసం

52. "దద్రీనదీ మహీజలతికా....." ఈ పద్యపాద భావం

1. కొండలు, నదులు, సముద్రాలు, పర్వతాలు
2. పర్వతాలు, నదులు, తీగలు, సరస్సులు
3. కొండలు, నదులు, చెట్లు, తీగలు
4. కొండలు, నదులు, సముద్రాలు, తీగలు

53. 'పనిలేక ఖాళీగా ఉన్నవాడు పనిచేస్తున్న వాడిని చెడగొట్టినప్పుడు' ఈ సామెతను ఉపయోగిస్తారు.

1. కందకు లేని దురద కత్తికెందుకు?
2. కూలికి వచ్చి పాలికి మాట్లాడినట్లు
3. కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్లు
4. కూసే గాడిద వచ్చి, మేసే గాడిదను చెఱిపినట్లు

54. 'పారావారం' అనే పదానికి వ్యుత్పత్త్యర్థం

1. ప్రజలను మేల్కొలుపునది
2. పనికిరాని పూర్వపు కథ
3. భూమిని ధరించినది
4. అంతులేని తీరం గలది

55. గుర్రం జాషువా పొందని బిరుదు

1. నవయుగ కవిచక్రవర్తి
2. పద్మవిభూషణ్
3. కవికోకిల
4. కళా ప్రపూర్ణ

56. మానవాళికి సంధించిన ఆత్మవిమర్శనాత్మక అస్త్రాలతో రాయబడిన గేయం

1. ఆలోచనం
2. మ్రోగినగంటలు
3. శిల్పి
4. హరిశ్చంద్రుడు

57. కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

ఇట్లు కరిమకరంబులు రెండును నొండొండ, సముద్దండ దండంబులై తలపడి, నిఖిల ఆలోకన భీకరంబులై యన్యోన్య విజయశ్రీ వశీకరంబులై, సంక్షోభిత కమలాకరంబులై, హరిహరియును, గిరిగిరియునుందాకి, పిఱుతివియకపెనంగు తెఱంగున

పైన పోరాటం ఎవరిరెవరి మధ్య జరుగుతున్నది.

1. కృష్ణుడు, కంసుడు
2. భీముడు, జరాసంధుడు
3. ఏనుగు, మొసలి
4. కృష్ణుడు, కాళీయుడు

58. కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

ఇట్లు కరిమకరంబులు రెండును నొండొండ, సముద్దండ దండంబులై తలపడి, నిఖిల ఆలోకన భీకరంబులై యన్యోన్య విజయశ్రీ వశీకరంబులై, సంక్షోభిత కమలాకరంబులై, హరిహరియును, గిరిగిరియునుందాకి, పిఱుతివియకపెనంగు తెఱంగున

కమలాకరంబు అనగా

1. సరస్సు
2. నది
3. ఝరి
4. సముద్రం

59. కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

అతిగుణహీన లోభికి, పదార్థము గల్గిన, లేక యుండినన్
మితముగ గాని కల్మిగల మీదటనైన భుజింపడింపుగా
సతమని నమ్ము దేహమును సంపద, నేరులు నిండి పారినన్
గతుకగ జూచు గుక్క తనకట్టడ మీరక యెందు, భాస్కరా!

దేహం, సంపదలు స్థిరంగా ఉంటాయని నమ్మేది

1. కలిమి
2. లోభి
3. భాస్కరుడు
4. అమితుడు

60. కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబు గుర్తించండి.

అతిగుణహీన లోభికి, పదార్థము గల్గిన, లేక యుండినన్
మితముగ గాని కల్మిగల మీదటనైన భుజింపడింపుగా
సతమని నమ్ము దేహమును సంపద, నేరులు నిండి పారినన్
గతుకగ జూచు గుక్క తనకట్టడ మీరక యెందు, భాస్కరా!

పై పద్యంలోని నీతి గుర్తించండి.

1. దాచుకోకుండా సంపదను అనుభవించాలి
2. ఉత్తములతో విరోధం పెట్టుకోరాదు
3. ఎన్ని కష్టాలు వచ్చినా సజ్జనులు నీతిదప్పరు
4. ఆత్మవిశ్వాసంతో సాధించలేనిది లేదు

61. They ran through a secret passage to market.

Choose the meaning of the word, ‘passage’;

1. A lengthy text
2. A long narrow way
3. A paragraph with sentences
4. A journey

62. Choose the word that refers to ‘a number of players’.

1. Play
2. Class
3. Team
4. Bench

63. Choose the word with a ‘suffix’.

1. Child
2. Childhood
3. Discourage
4. Illegal

64. Choose the word with correct spelling.

    1. Whispering
    2. Scater
    3. addresing
    4. Gaint

65. Choose the word that can be used as a noun and a verb.

    1. Truth
    2. Great
    3. Mind
    4. Faith

66. His disability came as a <u>rare</u> occurrence.
    Choose the antonym of the word 'rare'.

    1. Common
    2. Special
    3. Particular
    4. Desired

67. I came across Ramu at the shop.
    Identify the meaning of 'came across'.

    1. Talked to someone.
    2. Helped by chance.
    3. Met by chance.
    4. Met purposefully.

68. It may be true.

This sentence means;

1. It is possibly true.
2. It is certainly true.
3. It is undoubtedly true.
4. It is not true.

69. Yesterday I saw ………….. one eyed man.

Choose the article that fits the blank.

1. a
2. an
3. the
4. No article is needed.

70. The passengers started to shout ……….. the driver.

Choose the correct preposition that fits the blank.

1. on
2. by
3. at
4. with

71. Mohan who is my English teacher always buys new books.
This sentence has;

1. A defining relative clause.
2. A non-defining relative clause.
3. A noun clause.
4. A conditional clause.

72. I did everything I could do.
In the above sentence ‘could’

1. indicates politeness.
2. indicates submissiveness.
3. is the past tense of ‘can’.
4. is the present tense.

73. They live in England.
Choose the correct question tag for this sentence.

1. didn’t they ?
2. doesn’t they ?
3. do they ?
4. don’t they ?

74. It is quite near

This sentence ends with;

1. a full stop
2. a question mark
3. a comma
4. an exclamatory mark.

75. "What's your name, boy ?" said the gentleman.

Choose the reported speech of this sentence.

1. The boy said that he was a gentleman.
2. The boy asked the gentleman what was your name.
3. The gentleman said that what is your name.
4. The gentleman asked the boy what his name was.

76. Good news ………. always welcome.

Choose the correct form of verb that fits the blank.

1. will
2. are
3. is
4. have

77. It was raining when we …………… the station.

Choose the correct tense form that fits the blank.

1. reach
2. reached
3. reaches
4. had reached

78. Let <u>me</u> tell you the story.

The part of speech of the word ‘me’ is;

1. a noun
2. a pronoun
3. a preposition
4. a conjunction

79. Choose the linker that can indicate results.

1. Equally
2. To sum up
3. Therefore
4. Furthermore

80. Choose the subordinate conjunction from the following.

1. neither … nor
2. since
3. yet
4. and

81. Choose the grammatically correct sentence.

1. Neela has eaten the mango yesterday.
2. Neela ate the mango yesterday.
3. Neela has been eating the mango yesterday.
4. Neela had eaten the mango yesterday.

82. Choose the correctly punctuated sentence from the following.

1. she said I am hungry.
2. She said, I am hungry.
3. She said ‘I am hungry’.
4. She said, “I am hungry.”

83. Choose the sentence in passive voice.

1. Trespassers will be prosecuted.
2. What are you doing here ?
3. My own garden is my own garden.
4. We can play on the road.

84. Chitra is ………… singers in Tollywood.
Choose the correct expression that fits grammatically.

1. one of the greater
2. one of the greatest
3. greater than
4. as great as

85. The expression used at the end of a letter addressed to a friend is;

1. Lovingly your
2. Yours lovingly
3. Your's lovingly
4. Your lovingly

86. Choose the list with correct alphabetical order.

1. tool, tooth, too, to
2. tooth, too, to, tool
3. to, too, tool, tooth
4. too, to, tool, tooth

87. He looked at me <u>frantically</u>.

Choose the synonym of the word, 'frantically'.

1. Skillfully
2. Anxiously
3. Steadily
4. Softly

88. This girl strongly believes ………… God.

Choose the correct preposition that fits the blank.

1. on
2. in
3. into
4. over

89. Read the following passage and choose the correct answer to the question.

One day a guru foresaw in a flash of vision what he would be in his next life so he called his favourite disciple and asked him what he would do for his guru in return for all he had received. The disciple said he would do whatever his guru asked him to do.

The guru was able;

1. to create a disciple
2. to foresee his next life
3. to see his favourite disciple in a dream
4. to foresee what his disciple would be in his next life

90. Read the following passage and choose the correct answer to the question.

One day a guru foresaw in a flash of vision what he would be in his next life so he called his favourite disciple and asked him what he would do for his guru in return for all he had received. The disciple said he would do whatever his guru asked him to do.

Choose the true statement from the following.

1. The guru would become a disciple in his next life.
2. The disciple would become a guru in his next life.
3. The guru gave a great gift before dying.
4. The disciple was an obedient person.

91. మహాభారత కథను జనమేజయునికి చెప్పినవాడు.

1. కృష్ణ ద్వైపాయనుడు
2. వైశంపాయనుడు
3. వరరుచి
4. పాణిని

92. "బసవాయనగ విన్న బాసలొండేల?
పసులకునైనను బ్రబలదే భక్తి?" అని వీరశైవ మతాభిమానాన్ని ప్రకటించుకున్న కవి.

1. నన్నెచోడుడు
2. జాయపసేనాని
3. పాల్కురికి సోమన
4. తిక్కన

93. "క్రీడాభిరామం" దశరూపకాలలో ఈ ప్రక్రియకు చెందినది.

1. వ్యాయోగం
2. డిమం
3. సమవాకారం
4. వీథి

94. తొలి తెలుగు నీతి కథాకావ్యం

1. కేయూర బాహుచరితం
2. నీతిచంద్రిక
3. గాథాసప్తశతి
4. బృహత్కథ

95. 'రోసీ రోయదు కామినీ జనుల తారుణ్యోరు సౌఖ్యంబులన్
పాసీపాయదు, పుత్రమిత్ర జన సంపద్భ్రాంతి వాంఛాలతల్''
అని వైరాగ్యాన్ని ప్రకటించుకున్న కవి

1. తెనాలి రామలింగడు
2. శ్రీనాథుడు
3. బమ్మెరపోతన
4. ధూర్జటి

96. భోజరాజీయం రచించిన అనంతామాత్యుని కాలం

1. 15వ శతాబ్దం
2. 17వ శతాబ్దం
3. 13వ శతాబ్దం
4. 18వ శతాబ్దం

97. 'కలభాషిణి' పాత్రగల ప్రబంధం

1. వసుచరిత్ర
2. కళాపూర్ణోదయం
3. ఆముక్తమాల్యద
4. ప్రభావతీప్రద్యుమ్నము

98. అచ్చ తెలుగు రామాయణం రచించిన కూచిమంచి తిమ్మకవి ఇతర రచన

1. రఘునాథాభ్యుదయం
2. మదాలస చరిత్ర
3. నీలాసుందరీ పరిణయం
4. అనిరుద్ధ చరిత్రం

99. "అభినవ దండి" బిరుదాంకితుడు

1. తిక్కన
2. మూలఘటిక కేతన
3. నందిమల్లయ
4. మల్లికార్జునుడు

100. కేవలం గాన ప్రధానమేగాక ప్రదర్శనమున నృత్త నృత్యాత్మకమైనదిగా రూపకోపయుక్తమైన రచనగా పరిణమించిన సాహిత్య ప్రక్రియ

1. నాటకం
2. దండకం
3. యక్షగానం
4. శతకం

101. "ఆంధ్రుల జానపద విజ్ఞానం" గ్రంథకర్త

1. నాయని సుబ్బారావు
2. ఆచార్య యస్వీజోగారావు
3. నేదునూరి గంగాధరం
4. ఆర్వీయస్ సుందరం

102. యుద్ధమల్లుని బెజవాడ శాసనంలో కన్పించిన ఛందస్సు

1. మధ్యాక్కర
2. తరువోజ
3. మంజరీ ద్విపద
4. ద్విపద

103. "ఇది పిశాచులతో నిటలేక్షణుండు
గజ్జెగదలించియాడు రంగ స్థలంబు" అని
గుఱ్ఱం జాషువా వర్ణించిన ఖండిక

1. పశ్చాత్తాపము
2. అర్థరాత్రము
3. స్మశానవాటిక
4. కళావిలాపం

104. "నాది ప్రజల ఉద్యమం. దానిని యెవరిని సంతోషపెట్టడానికైనా
వదులుకోలేను" అన్నవారు

1. చలం
2. పట్టాభి
3. చెరబండరాజు
4. గురజాడ అప్పారావు

105. శ్రీశ్రీ నవకవితకు "మాగాయి కందిపచ్చడీ, ఆవకాయ పెసరప్పడమూ" అని పేరడీ రాసిన కవి

1. ఆలూరిబైరాగి
2. అజంతా
3. గడియారం వేంకటశేషశాస్త్రి
4. జరుక్‌శాస్త్రి

106. అడవి బాపిరాజు గారు రచించిన "హిమబిందు" నవల ఒక

1. డిటెక్టివ్ నవల
2. చారిత్రక నవల
3. పౌరాణిక నవల
4. రాజకీయ నవల

107. "గీరతము" వీరి సృష్టి

1. వెంకటపార్వతీశ కవులు
2. ముపాళ్ళ రంగనాయకమ్మ, సుభద్రలు
3. తిరుపతి వేంకటకవులు
4. వేంకట రామకృష్ణ కవులు

108. "ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మేరాణి అయినా చివరకు వంటింటి గిన్నెలన్నిటిపైనా మానాన్నపేరే" అని పురుషాధిపత్యాన్ని ప్రశ్నించిన స్త్రీ వాద కవయిత్రి

1. విమల
2. మంధరపు హైమవతి
3. కొండేపూడి నిర్మల
4. సావిత్రి

109. “పసరిక, గిరిక” పాత్రలు గల నవల

1. మట్టిమనుషులు
2. హా హా హూ హూ
3. వేయిపడగలు
4. ఏకవీర

110. “మనిషి మీద నమ్మకం పోగొడుతున్న మీరు దేవుడి మీద ప్రమాణం చేయమంటారెందుకు”? అని సామాజిక దురాగతాన్ని ప్రశ్నిస్తూ చెరబండరాజు రాసిన దిగంబర కవిత పేరు

1. ఆహ్వానిస్తున్నాను
2. నన్నెక్కనివ్వండి బోను
3. కొయ్యగుర్రం
4. షాక్ట్రీట్‌మెంట్

111. “చోడి” అని తూర్పు మాండలికంలో పిలువబడే చిరుధాన్యం దక్షిణ మాండలికంలో ఇలా పిలువబడుతుంది

1. వయ్యి
2. రాగి
3. తైద
4. గిర్ర

112. ప్రతి పదానికి ఉన్న పుట్టు పూర్వోత్తరాలను గ్రహించడానికి తోడ్పడే పటాలు

1. ధ్వనిపటాలు
2. వ్యాకరణపటాలు
3. మాండలికపదపటాలు
4. దేశపటాలు

113. పరిమితమైన ప్రదేశమును బట్టిగాని, ఉపయోగివర్గమును బట్టి గాని ఏర్పడు భాష

1. కావ్యభాష
2. గ్రాంథిక భాష
3. మాండలిక భాష
4. గ్రంథస్థ భాష

114. వ్యవహార భాషావాదాన్ని పెంపొందించడానికి "గిడుగు" వారు నడిపిన పత్రిక

1. స్వతంత్ర
2. ఆంధ్రవాణి
3. త్రిలింగ
4. తెలుగు

115. భవిష్యద్బోధక వ్యతిరేక క్రియను గుర్తించండి.

1. రా లేదు
2. తినలేదు
3. రారు
4. వస్తున్నారు

116. సమాచార ప్రసార సాధనాలు ఉపయోగించే భాష

1. గ్రాంథిక భాష
2. ప్రామాణిక భాష
3. కావ్య భాష
4. నింద్య భాష

117. 'అన్యోన్యము' అనే పదం 'ప్రేమ' అనే అర్థంలో ఉపయోగించడం వలన జరిగిన అర్థవిపరిణామం

1. అర్థసంకోచం
2. సభ్యోక్తి
3. అర్థవ్యాకోచం
4. లక్ష్యార్థసిద్ధి

118. నిందార్థమున వాడబడు పదం గౌరవాపాదకముగా మారడం

1. అర్థగ్రామ్యత
2. అర్థవ్యాకోచం
3. మృదూక్తి
4. అర్థసౌమ్యత

119. "మరణించు అనే అర్థంలో దీర్ఘనిద్ర" అని వాడటం ఈ అర్థ విపరిణామానికి చెందుతుంది.

1. మృదూక్తి
2. సభ్యోక్తి
3. లక్ష్యార్థ సిద్ధి
4. అర్థసంకోచం

120. “ప” వర్గాక్షరాలు

1. కంఠ్యాలు
2. తాలవ్యాలు
3. ఓష్ఠ్యాలు
4. మూర్ధన్యాలు

121. రెండు భిన్న వర్ణముల యొక్క కూడిక ఏకవర్ణముగా మారుట

1. వర్ణవిభేదనం
2. వర్ణసమీకరణం
3. తాలవ్యీకరణం
4. శ్వాసత

122. “రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యమ్” అన్నవాడు

1. జగన్నాథుడు
2. విశ్వనాథుడు
3. మమ్మటుడు
4. కుంతకుడు

123. అభినవగుప్తుని దృష్టిలో కావ్యప్రయోజనం

1. నీతిబోధ
2. ఆనందోపదేశములు
3. విశ్రామ జనకత్వము
4. ఆత్మానందం

124. “అపారమైన కావ్యజగత్తులో కవియే బ్రహ్మ” అని అభిప్రాయ పడినవాడు

1. భామహుడు
2. మమ్మటుడు
3. ఆనందవర్ధనుడు
4. మహిమభట్టు

125. వస్తుపరిశీలనము, ఊహ, కల్పన, సృజనాత్మకగుణం, ఔచిత్య విచారం అనేవి

1. కావ్యములో రకాలు
2. కవిత్వశైలులు
3. కావ్య నిర్వచనాలు
4. కవిత్వ హేతువులు

126. ‘స్వేచ్ఛ’ నవలా రచయిత్రి

1. వసంత కన్నభిరాన్
2. కల్పన కన్నభిరాన్
3. సావిత్రి
4. ఓల్గా

127. ధర్మదీక్ష పాఠం ఇతివృత్తం

1. జీవకారుణ్యం
2. భాషా చైతన్యం
3. ప్రకృతి పరిశీలన
4. నైతిక విలువలు

128. "కాలక్రమమున స్వల్పమైపోవునది" అనే వ్యుత్పత్తి గల పదం

1. కరి
2. దరి
3. ఝరి
4. వారి

129. "సత్యసూక్తి ఘటించు, ధీజడిమమాన్చు" ఈ పద్యపాద భావం

1. సత్యాన్ని మాట్లాడేలా చేస్తుంది. మందకొడి తనాన్ని పోగొడుతుంది
2. సత్యాసత్యాల విచక్షణను పెంపొందిస్తుంది
3. అసత్యం పురికొల్పేలా, బుద్ధిమాంద్యం పెంచేలా చేస్తుంది
4. జడత్వాన్ని పెంచి సత్యాన్ని మాట్లాడనివ్వదు

130. సంధి జరగవచ్చు, జరగకపోవచ్చు అనే దానిని వ్యాకరణ పరిభాషలో ఇలా అంటారు

1. నిత్యం
2. వికల్పం
3. సంశ్లేష
4. బహుళం

131. "దనుజాడ శేషుండు తలుపులుదెఱచిన
బలిమందిరంబు వా కిలియొయనగ"
ఇందలి అలంకారం

1. ఉపమా
2. రూపక
3. ఉత్ప్రేక్ష
4. స్వభావోక్తి

132. కంద పద్య లక్షణం గుర్తించండి

1. నల, నగ, సల, భ, ర, త గణాలుంటాయి.
2. ప్రాసనియమం ఉండదు
3. 4 పాదాల్లో యతినియమం ఉంటుంది
4. "జగణం" బేసి గణంగా వాడరాదు.

133. 'శాస్త్రవేత్తలు అనేక వేల సాధనాలను కల్పించారు.'
ఈ వాక్యానికి కర్మణివాక్యం

1. శాస్త్రవేత్తల చేత అనేక వేల సాధనాలు కల్పించబడ్డాయి.
2. శాస్త్రవేత్తలు వేల సాధనాలు కల్పించగలరు.
3. శాస్త్రవేత్తలచే అనేక వేల సాధనాలు కల్పించబడతాయి.
4. శాస్త్రవేత్తలచే అనేక వేల సాధనాలు కల్పించబడబోతాయి.

134. ఉపమాన ధర్మాన్ని ఉపమేయం మీద ఆరోపించడమనే లక్షణం గల సమాసం

1. ఉపమానోభయపద
2. విశేషణోభయపద
3. రూపకసమాసం
4. సంభావనా పూర్వపద

135. "ధారుణి రాజ్య సంపద మదంబున గోమలి గృష్ణ జూచిరం
భోరు నిజోరు దేశమున నుండగ బిల్చినయిద్దురాత్ము".
ఈ పద్యంలో 'కృష్ణ' శబ్దం ఎవరిని సూచిస్తుంది.

1. శ్రీకృష్ణుడు
2. కుంతి
3. దుశ్శాసనుడు
4. ద్రౌపది

136. "జలజాతాసన వాసవాది సురపూజా భాజనంబై తన
ర్చు లతాంతాయుధు కన్న తండ్రి శిరమచ్చో వామ పాదంబునన్".
పై పద్య పాదాల్లో మన్మథుడు అనే అర్థం వచ్చేపదం

1. జలజాతాసనుడు
2. వామపాదుడు
3. లతాంతాయుధుడు
4. లతాంతాయుధుకన్న తండ్రి

137. “కాలాంబర కవచధారియై న్యాయమూర్తుల ఎదుట గాకిని గ్రద్దను, గ్రద్దను కాకిని చేయజాలిన కర్కశతర్క వాగ్వాహినీ మోహినీ కరదక్షులే”. ఈ వాక్యంలో ‘వాగ్వాహినీ’ అనగా

1. మాటల ప్రవాహం
2. మాటల ప్రభావం
3. మాటల సెగ
4. మాటల రథం

138. కింది వాటిలో క్త్వార్థక క్రియ

1. చదువుతూ
2. చదివి
3. చదివితే
4. చదివినట్లయితే

139. ఒక లక్ష్యాన్ని సముపార్జించడానికి తోడ్పడేవి

1. ఉద్దేశ్యాలు
2. గమ్యాలు
3. స్పష్టీకరణలు
4. ప్రాతిపదికలు

140. ధ్వనికి, భావానికీ అనురూపమైన సంబంధముంటుందని సమర్థించే భాషోత్పత్తి వాదం.

1. డింగ్-డాంగ్ వాదం
2. భగవదత్త వాదం
3. ధాతుజన్య వాదం
4. సాంకేతిక వాదం

141. వాగ్రూపమైన భాషకు ఒక స్థిరమైన రూపాన్ని కల్పించడం

1. పఠనం
2. లేఖనం
3. భాషణం
4. శ్రవణం

142. 'విద్యార్థి రచనలలోని శైలీ భేదాన్ని పరికిస్తాడు' -
ఈ స్పష్టీకరణ ఈ లక్ష్యానికి చెందినది

1. సృజనాత్మకత
2. శీలస్థాపనం
3. సముచితవైఖరి
4. రసానుభూతి

143. బోధనోపకరణాలు ప్రదర్శించే అతిముఖ్యసోపానం

1. ప్రదర్శనం
2. మూల్యాంకనం
3. పునర్విమర్శ
4. గ్రైహికం

144. వాచకం ద్వారా సాధించవలసిన లక్ష్యాలకు పునర్బలనం చేకూర్చడానికి తోడ్పడేది.

1. అధ్యాపక దర్శిని
2. కృషి పుస్తకం
3. ప్రదర్శనలు
4. ప్రవేశిక

145. మనస్తత్వశాస్త్ర ప్రకారం పద్యబోధనకు అనువైన పద్ధతి

1. ఉపన్యాస పద్ధతి
2. చారిత్రాత్మక పద్ధతి
3. పూర్ణ పద్ధతి
4. ఖండపద్ధతి

146. ఉపాధ్యాయ కేంద్ర విద్యగా కాకుండా శిశు కేంద్ర విద్యగా సాగాలన్నది వీరి అభిమతం

1. మాక్స్ ముల్లర్
2. డార్విన్
3. కార్ల్ గ్రూస్
4. బ్లూమ్

147. ప్రశంసా పద్ధతికి ప్రతిరూపమైన బోధనా పద్ధతి

1. ప్రకల్పనా పద్ధతి
2. ప్రయత్న పద్ధతి
3. ఆలోచనాత్మక పద్ధతి
4. చర్చా పద్ధతి

148. పాఠశాల సారస్వత సంఘానికి కార్యదర్శి

1. విద్యార్థి
2. భాషోపాధ్యాయుడు
3. ప్రధానోపాధ్యాయుడు
4. ఉపవిద్యాశాఖాధికారి

149. ఉపాధ్యాయుడు తాను బోధించిన అంశాలలో తన విద్యార్థుల జ్ఞాన సముపార్జనను తానే అంచనా వేయడం

1. అంతరీక్షణ మూల్యాంకనం
2. అంతర్గత మూల్యనిర్ధారణ
3. బాహ్యమూల్య నిర్ధారణ
4. నిర్దేశిత మూల్యాంకన నిర్ధారణ

150. విషయాత్మక సమాచారాన్ని తెలుసుకోవడానికి మరియు ఏకపద సమాధానం ఆశించే ప్రశ్నలు

1. వ్యాసరూప ప్రశ్నలు
2. అతి లఘూత్తర ప్రశ్నలు
3. లఘు ప్రశ్నలు
4. వివరణాత్మక ప్రశ్నలు